# ఈవీఎంలపై అభ్యర్థుల పేర్లు .!

- బ్యాలెట్ యూనిట్లపై పత్రాలను అతికిస్తున్న అధికారులు
- నేటితో ప్రక్రియ పూర్తి- రాజకీయ పార్టీల సమక్షంలో ర్యాండమైజేషన్
- నాంపల్లి, ఖైరతాబాద్‌లో మూడు ఈవీఎంలు

సిటీబ్యూరో, నవంబరు 23 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30న జరిగే పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించేందుకు చర్యలు చేపట్టారు. అయితే ఆయా నియోజకవర్గాలకు సంబంధించి బ్యాలెట్ పేపర్లను ముద్రించి గురువారం వాటిని ఈవీఎంలపై బ్యాలెట్ పేపర్ అంటించడం, ప్రోగ్రామింగ్ చేశారు. ఈ ప్రక్రియను శుక్రవారంతో ముగించనున్నారు. ఇలా సిద్ధమైన ఈవీఎంలను రాజకీయ పార్టీల సమక్షంలో ఓ సారి నమూనా పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ ముందు రోజున అన్ని ఈవీఎంలను నియోజకవర్గాల వారీగా తారుమారు (ర్యాండమైజేషన్)



చేసి, ఆ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నారు. అయితే, ఒక్కో ఈవీఎంలో నోటాతో కలిసి 16 మంది అభ్యర్థులను నమోదు చేసేందుకు అవకాశం ఉంది. 15 మంది అభ్యర్థుల కన్నా తక్కువ మంది బరిలో ఉంటే ఒక ఈవీఎం, నోటాతో కలిసి 16 మంది కన్నా అధికంగా ఉంటే రెండు ఈవీఎంలు అవసరమవుతాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో మూడు ఈవీఎంలు అవసరం పడగా.. మిగతా నియోజకవర్గాల్లో ఒకటి నుంచి రెండు ఈవీఎంలు అవసరం ఉంటాయి.

**నియోజకవర్గాల వారీగా బ్యాలెట్ యూనిట్లు**

| నియోజకవర్గం | పోలింగ్ కేంద్రాలు | అవసరమైన ఈవీఎంలు |
|---|---|---|
| ముషీరాబాద్ | 289 | 578 |
| మలక్‌పేట | 300 | 600 |
| అంబర్‌పేట | 239 | 478 |
| ఖైరతాబాద్ | 258 | 516 |
| జూబ్లీహిల్స్ | 352 | 704 |
| సనత్‌నగర్ | 229 | 458 |
| నాంపల్లి | 285 | 855 |
| కార్వాన్ | 324 | 648 |
| గోషామహల్ | 235 | 470 |
| చార్మినార్ | 202 | 202 |
| చాంద్రాయణగుట్ట | 321 | 321 |
| యాకుత్‌పుర | 339 | 678 |
| బహదూర్‌పుర | 288 | 288 |
| సికింద్రాబాద్ | 223 | 446 |
| కంటోన్మెంట్ | 235 | 235 |
| | 4119 | 7483 |

## బీఆర్‌ఎస్‌కు మద్దతుగా పెరుగుతున్న వలసలు

**మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, నవంబర్ 23: మల్కాజిగిరి నియోజక వర్గంలో ప్రతిపక్షాల నుంచి నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరడం హర్షణీయమని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరిలో ప్రతిపక్షాల నుంచి వచ్చిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానించిన అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి.. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్‌లలో బీఆర్‌ఎస్ పార్టీ బలగంతో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ సమావేశాల్లో అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. గత కొన్నేండ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్న మల్కాజిగిరి, అల్వాల్ మాజీ మున్సిపాపల్ చైర్మన్లు సూర్యనారాయణ రెడ్డి, జీవకన్, ఫ్లోర్ లీడర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ హూడా డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నుంచి నందికంటి శ్రీధర్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నుంచి తూపాకుల జనార్దన్‌తో పాటు నాయకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతుండటం శుభపరిణామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, సునీతా రాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, అల్వాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ జీవకన్, అనిల్‌కిశోర్, ఉపేందర్ రెడ్డి, జీకే హన్మంతరావు, తూపాకుల జనార్దన్ పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో ఉప్పల్ అభివృద్ధికి కృషి

**బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



చర్లపల్లి, నవంబర్ 23: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే ఉప్పల్ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధి, కమలానగర్‌లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావనీ మణిపాల్‌రెడ్డిలతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాదయాత్ర నిర్వహించి, ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, దేశంలో ఏ రాష్ట్రం సాధించని ప్రగతిని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని, ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## తొమ్మిదిన్నరేండ్లలో ఎంతో అభివృద్ధి



మంగళ్‌హాట్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్, గోషామహల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా..

అబిడ్స్, నవంబర్ 23: ప్రతిపక్షాలు ఎన్ని ఎత్తులు వేసినా.. తెలంగాణ రాష్ట్ర ప్రజల సహకారంతో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్, గోషామహల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి కోలేటి దామోదర్ గుప్తా అన్నారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌కు మద్దతుగా మంగళ్‌హాట్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. అనంతరం కోలేటి దామోదర్ గుప్తా మాట్లాడుతూ.. 60 ఏండ్లలో ఏ పార్టీ చేపట్టని అభివృద్ధి.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లలో చేసి చూపిందన్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సంసిద్ధులై ఉన్నారన్నారు. గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను గెలిపిస్తే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఇక్కడ కూడా జరుగుతుందన్నారు. నందకిశోర్ వ్యాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కేవల్‌సింగ్, బల్‌దీప్‌సింగ్, తుల్జారాం సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్‌ను గచ్చిబౌలిగా మారుస్తాం..

**దాసోజు శ్రావణ్, మోతె శోభన్‌రెడ్డి, అభ్యర్థి వ్యాస్ ప్రచారం**

అబిడ్స్, నవంబర్ 23: గోషామహల్ నియోజకవర్గం మరో గచ్చిబౌలిగా అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని నగర బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి దాసోజు శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆయన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్, మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, రాంచంద్ర రాజు, దిలీప్ గనాతే, సంతోష్ గుప్తా తదితరులతో కలిసి ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాసోజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధిని విస్మరించిన బీజేపీ అభ్యర్థిని ప్రజలు చిత్తుగా ఓడించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30వ తేదీన ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి నందకిశోర్ వ్యాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మోతె శోభన్‌రెడ్డి మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కృతనిశ్చయానికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా, రాంచంద్రరాజు, దిలీప్ గనాతే, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలోనే రాజేంద్రనగర్ అభివృద్ధి

**రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాశ్ గౌడ్**

బండ్లగూడ, నవంబర్ 23: రాజేంద్రనగర్ అభివృద్ధి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గురువారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో వెంకటేశ్వర ఆలయం, ఎక్స్‌టెన్షన్, బుద్వేల్, ఓల్డ్ మున్సిపాలిటీ కార్యాలయం, ఉప్పర్‌పల్లి క్రాస్ రోడ్, ఉప్పర్‌పల్లి కోర్టు, ఏజీ కాలనీ, ఎర్రబోడ, శివరాంపల్లి తదితర ప్రాంతాలలో భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు పలు కూడలిల వద్ద ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు స్వాగతం పలుకుతూ.. స్టేజీలను నిర్మించారు. ఈ రోడ్ షోలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా రోడ్ షో నిర్వహిస్తూ.. పలు ప్రాంతాలలో నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తెలంగాణ రాష్ట్రానికి దేశంలో ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు అనేక పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదల పాలిట దేవుడయ్యారన్నారు. ఆసరా పింఛన్లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, బతుకమ్మ చీరల పంపిణీ, రంజాన్ కానుకలు వంటి అనేక పథకాలు ప్రజాకర్షణగా నిలిచాయన్నారు. మూడోసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, మహేశ్, సయ్యద ముజమిల్ అహ్మద్, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ రోడ్ షోలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

## బీసీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి

దుండిగల్, నవంబర్ 23: బీసీల సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ మాత్రమే అని ఆ పార్టీ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ వార్డు కమిటీ సభ్యుడు సింగారం మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ రజక సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని 60 ఏండ్ల పాటు పాలించిన ప్రభుత్వాలేవీ బీసీల సంక్షేమం, అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పడిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల సమగ్రఅభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. బీసీ బంధుపేరుతో అర్హులైన వారికి రూ.లక్ష చొప్పున వ్యాపారాభివృద్ధి నిమిత్తం అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ పార్టీని అఖండమెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముప్పు భిక్షపతి, బాలయ్య, వెంకటేశ్, పురుషోత్తం, నర్సయ్య, యాదగిరి, విఠల్, సోమశేఖర్, సత్యనారాయణ, యాదగిరి, నరేశ్, స్వామి, రాజు, చంద్రం, శంకర్, సాయిబాబా, కృష్ణమూర్తి, సోమయ్య, చంద్రమౌళి, బాలయ్య, నర్సింగరావు, సత్తయ్య, సత్యనారాయణ, శ్రీను, వీరయ్య, రాక స్వామి, బాలరాజు, శ్రీనివాసరావు, సత్తయ్యతో పాటు పెద్ద సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.

